క్లుప్తంగా

వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



డాక్టర్ నీలా శ్రీధర్

కాచిగూడ: రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అంతర్జాతీయ వైశ్య సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వాసవీ ఆర్ట్ థియేటర్స్ చైర్మన్ డాక్టర్ నీలా శ్రీధర్ సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం లేఖను అందజేసినట్లు ఆయన తెలిపారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. నేటికి రెండు దఫాలు ప్రభుత్వాలు ఏర్పాటైన కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు బాధ్యతాయుతమైన ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్, ఆలయ కమిటీ చైర్మన్, మార్కెట్ కమిటీ మెంబర్లుగా ఎన్నో నామినేటెడ్ పదవులు ఇచ్చి ఆదుకున్న ఏకైక సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైశ్య కులానికి 5 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని ఆయన సీఎంకు విజ్ఞప్తి చేశారు.

నేడు నల్లకుంట వార్డు కార్యాలయం ప్రారంభం

నల్లకుంట: నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్ ఆసుపత్రి సమీపంలో నూతనంగా నిర్మించిన 81వ వార్డు కార్యాలయాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి ప్రారంభిస్తారన్నారు. బీఆర్ఎస్ నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు మేడిప్రసాద్ నేడొక ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి



బీజేపీ ఓబీసీ మోర్చా నగర సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు వినోద్‌యాదవ్, తదితరులు

కాచిగూడ: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందేలా పార్టీ కార్యకర్తలు విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు వినోద్ యాదవ్ అన్నారు. మంగళవారం కాచిగూడ చెప్పల్‌బజార్‌లో ఆయన మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నిల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించే విధంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు క్రమశిక్షణ గల సైనికుల వలె పనిచేయాలన్నారు. బీసీలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ ఓబీసీ నేతలు అచ్చిని రమేష్, వెంకటేష్‌గౌడ్ డి. వెంకటేష్, ఈశ్వర్ తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు, కార్పొరేటర్ కన్నె ఉమ

కాచిగూడ: పేద ఆడబిడ్డల పెళ్లిలకు ఆర్థికభారం కావొద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఇళ్లలో కల్యాణకాంతులను నింపుతోందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో అర్హులైన ముగ్గురు మహిళలకు కల్యాణలక్ష్మి, 23 మందికి షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. తహసీల్దార్ సంధ్యారాణి, డిప్యూటి తహసీల్దార్ రఘు, వీఆర్‌ఓ మధు బీజేపీ, టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలతో మహిళలకు పెద్దపీట

కాచిగూడ: కేంద్ర ప్రభుత్వ పథకాల్లో మహిళలకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు కె.గీతామూర్తి అన్నారు. మంగళవారం నగరంలోనిలో ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ మహిళా మోర్చ విస్తృతస్థాయి సమావేశానికి ఆమె ఆధ్వర్యంలో కాచిగూడ నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో మహిళల పాత్ర ఎక్కువగా ఉంటుందన్నారు. తెలంగాణలో డ్రగ్స్, మద్యం ఏరులై పారుతున్నా.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమిచేయలేని పరిస్థితిలో ఉందని ఆరోపించారు. మహిళలకు రక్షణ కల్పించలేని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉద్యమించాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న కె.గీతామూర్తి

పనులు సకాలంలో పూర్తి చేయాలి



జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే



బాగ్‌అంబర్‌పేట సోమసుందర్‌నగర్‌లో పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

అంబర్‌పేట: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. మంగళవారం జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటిని సకాలంలో పూర్తి చేయడానికి క్షేత్రస్థాయిలో అధికారులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ.. ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జోనల్ కమిషనర్ రవికిరణ్ సైతం క్షేత్రస్థాయి అధికారులు అభివృద్ధి పనులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జీహెచ్ఎంసీ అధికారులు ఎస్ఈ అనిల్‌కుమార్, ఈఈ పేరిరాజు, డీఈ, ఏఈ అధికారులు పాల్గొన్నారు.

రూ.12.50లక్షలతో తాగునీటి పైపులైన్ పనులు..

ప్రజా అవసరాలే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. మంగళవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ సోమసుందర్‌నగర్‌లో రూ.12.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న తాగునీటి పైపులైన్ పనులను స్థానిక కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాలం చెల్లిన పైపులైన్ వ్యవస్థను దశలవారీగా ఆధునీకరించినట్లు చెప్పారు. రోడ్లు, పైపులైన్లు, వీధి దీపాలు, పార్కుల వంటి వాటిని అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జలమండలి అధికారులు, స్థానిక బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి

నల్లకుంట: వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడు, తెలుగువాడుక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు అని ప్రముఖ కవి, విమర్శకుడు రామకృష్ణ చంద్రమౌళి అన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో మంగళవారం రామ్మూర్తి పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ చంద్రమౌళి రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. భావోద్వేగాలను మాతృభాషలోనే వెల్లడించగలగడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణ లెక్చరర్స్ ఫోరం కార్యనిర్వాహక అధ్యక్షుడు అబ్దుల్ షాహీద్ మాట్లాడుతూ.. ఆధునిక సాహిత్యంలో కొత్త సొగసులు తీసుకొచ్చి, గ్రాంథిక భాషను సామాన్య ప్రజల భాషగా మార్చిన మహనీయుడని కొనియాడారు. పి. బడే సాహెబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తిరుమలరావు, విజయరాం, సీపీ.రావు, ఆర్. ప్రవీణ్ పాల్గొన్నారు.

తెలుగుభాష గొప్పదనాన్ని చాటిన విద్యార్థులు...

అంబర్‌పేట: తెలుగు భాషా గొప్పదనాన్ని విద్యార్థులు చాటి చెప్పారు. తెలుగు భాషలో ఉన్న మాధుర్యాన్ని విద్యార్థులు కవితలు, పాటలతో తెలియజేశారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లోని హైమావతి పాఠశాలలో గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ కవితలు, పాటలు, ప్రసంగాలు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక సంయుక్తాధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిడుగు రామ్మూర్తి పంతులు 161వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ బీసీ కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యానికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఇలాంటి పండితుల యాదిలో సాహితీవేత్తలందరూ ఒకే వేదికపైకి రావడం అభినందనీయమన్నారు. డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో గిడుగు రామ్మూర్తి ఫౌండేషన్ అధ్యక్షురాలు గిడుగు కాంతికృష్ణ, శంకరంవేదిక అధ్యక్షురాలు ధనలక్ష్మి, పోలీస్ అధికారి రాందాస్‌తేజావత్, ఐఆర్ఎస్ అధికారి నర్సింహ్మప్ప, రామసత్యనారాయణ, నాళేశ్వరం శంకరం, మంజులసూర్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వకుళాభరణం కృష్ణమోహన్



తెలుగుభాషా దినోత్సవంలో పాఠశాల విద్యార్థులు

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన



ట్రాఫిక్ పోలీసు అధికారులతో ఏహెచ్‌పీఎస్ పాఠశాల విద్యార్థులు

అంబర్‌పేట: ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అధికారి కె.వేణుగోపాల్ అన్నారు. మంగళవారం బాగ్‌అంబర్‌పేట డీడీ కాలనీలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. విద్యార్థులు అవగాహన కలిగి ఉంటే ఇంట్లో తల్లిదండ్రులు, సోదరులకు నిబంధనల పట్ల అప్రమత్తం చేసే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు సైతం పాఠశాలకు రాకపోకలు సాగించే సందర్భంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ రూపారెడ్డి, ప్రిన్సిపాల్ గీతాంజలి, వైస్ ప్రిన్సిపాల్ సులక్షణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాధికారానికి ముదిరాజ్‌లు ఉద్యమించాలి

కాచిగూడ: రాజ్యాధికారం కోసం ముదిరాజ్‌లు సంఘటితంగా కృషి చేయాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణగూడలోని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయి నుంచి ముదిరాజ్ కులస్తులను మరింత చైతన్యవంతం చేసే దిశగా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ముదిరాజ్‌లను బీసీ 'డీ' నుంచి 'ఏ' గ్రూపులోకి మార్చేంత వరకు పోరాటం చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ నుంచి ముదిరాజ్‌లు పోటీచేసినా వారిని గెలిపించుకునేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోల వనిత, బీఆర్ ఆంజనేయులు, డాక్టర్ రాస వెంకట్, పందిరి శ్రీనివాస్, జింకల కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా సలేంద్ర శివయ్య, బోళ్ల కరుణాకర్, డాక్టర్ మద్దెల సంతోష్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా రాజు, అధికార ప్రతినిధులుగా కొట్టికే రాము, ఆంజనేయులు, ఎ. ఆంజనేయులు, కొప్పెర జానకిరామ్‌లను నియమిస్తూ.. నియామకపత్రాలను అందజేశారు.

దేశంలో కార్మికుల జీవితాలు దుర్భరం



ముషీరాబాద్: దేశంలో అసంఘటిత రంగ కార్మికుల జీవితాలు దుర్భరంగా మారి రోజురోజుకు వారి జీవన ప్రమాణాలు క్షీణించి పోతున్నాయని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు అపర్ణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్, స్కీమ్‌వర్కర్లను పర్మినెంట్ చేయాలన్నారు. నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్కులోని ధర్నాచౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ.. దేశసంపదను సంపన్న వర్గాలకు కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతోందని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనాలను ఏమాత్రం పెంచడం లేదని విమర్శించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు ప్రదీప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్దన్, ఉపాధ్యక్షుడు బి. భూమన్న, అరుణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య, వై.గీత, కోశాధికారి కొప్పు సారంగపాణి, సీహెచ్ లింగయ్య, శివకుమార్, అశోక్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి: రాష్ట్ర ప్రభుత్వం వైభవంగా గణేశ్ ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని శ్రీలక్ష్మీ గణపతి దేవాలయంలో సెప్టెంబర్ 18 నుంచి నిర్వహించిన శ్రీ లక్ష్మీగణపతి నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను స్థానిక కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్, దేవాలయం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, కార్యనిర్వాహణాధికారి పాశం లక్ష్మారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఏడాది మాదిరిగానే మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తామన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు వెంకటగోవిందరావు, మోహన్‌రావు, వెంకటరమణ, రమణమూర్తి, హరిత, రాజా శ్రీనివాస్, దశరథ్, హనుమంతరావు, కే.రాజు, జానకి సురేఖ, అరుణశ్రీ, స్వరూప, మాజీ కార్పొరేటర్ మాచర్ల పద్మజ, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్‌బాబు, శ్రీనివాస్, సత్యనారాయణ, రవిశంకర్‌గుప్తా, జనార్దన్, బీజేపీ నాయకులు రత్నసాయిందర్, ఆకుల సురేందర్, శ్రీకాంత్, నవీన్, సురేష్, ప్రకాష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'గోపాలమిత్ర'లకు కనీస వేతనం చెల్లించాలి



మాట్లాడుతున్న బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న గోపాలమిత్రల సేవలను గుర్తించి కనీస వేతనం రూ.24 వేలు చెల్లించాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబుయాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో అర్హతలను బట్టి సర్దుబాటు చేయాలన్నారు. గోపాలమిత్ర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పులిమామిడి నారాయణ, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని గోపాలమిత్రలకు రెండేళ్ల కాలంలో రెండు దఫాలుగా రూ. 3500 నుంచి రూ.11500లకు పెంచడంపై సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాదబీమా, పదవీవిరమణ పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్‌టియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, శివశంకర్, శంకర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు కృష్ణయ్య, ముత్తయ్య, శ్రీను, శివకుమార్, రామస్వామి, కేశవులు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

9న నేషనల్ లోక్ అదాలత్

ముషీరాబాద్: ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 9 న నిర్వహిస్తున్నట్లు ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్‌యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. చిన్న చిన్న తగాదాలు, కుటుంబ వివాదాలు, చీటింగ్ కేసులు, రేషన్ బియ్యం అక్రమ రవాణా, చెక్ బౌన్స్ కేసులు, భూవివాదాలు, యాక్సిడెంట్ కేసులు, దొంగతనాలు, అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ కేసులు, గుట్కా, ఎక్సైజ్ కేసుల్లో ఉన్న వారు ఇరు పార్టీలు రాజీ కుదుర్చుకునేందుకు ఈ లోక్ అదాలత్ దోహదపడుతుందన్నారు. ఎవరైనా రాజీకి సుముఖంగా ఉంటే ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్, ఎస్సైలను సంప్రదించాలని కోరారు.

కేటగిరీల ఆధారంగా వేతనాలు చెల్లించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: వాటర్ బోర్డులో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు కేటగిరీల ఆధారంగా జీవోనెంబర్ 14,60 ద్వారా వేతనాలు చెల్లించాలని రాష్ట్ర కనీస వేతనాల, సలహా మండలి చైర్మన్ పులిమామిడి నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మీటర్ రీడర్స్ సమావేశం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్‌లు హాజరై మాట్లాడారు. మీటర్ రీడర్స్‌కు వేతనాలు ప్రతినెలా అందేలా వాటర్ బోర్డు ఎండీతో చర్చిస్తామన్నారు. యూనియన్ జనరల్ సెక్రటరీ కిరణ్‌కుమార్, వర్కింగ్‌ప్రెసిడెంట్ సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రాజు, మీటర్ రీడర్స్ నాయకులు బాలకృష్ణారెడ్డి, రమేష్, సందీప్‌రెడ్డి, విక్రమ్, సోమిరెడ్డి, రవి, నాయకులు వాసు, నాగార్జున, ఆంజనేయులు, నరేందర్, బాబు, యాదగిరి, విజయ్, అశోక్ తదితరులున్నారు.

మద్యం మత్తులో న్యూసెన్స్.. నలుగురికి జైలు

చిక్కడపల్లి: మద్యం మత్తులో న్యూసెన్స్ సృష్టిస్తున్న నలుగురు యువకులను కోర్టు రెండు రోజులు జైలుశిక్ష విధించింది. ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్, ఎస్సై నాగరాజులు తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌లింగంపల్లికి చెందిన కృష్ణమూర్తి(36), శ్రీకాంత్(29), శివకుమార్(24), మనుతేజ(18)లపై చిక్కడపల్లి పోలీసులు సిటీ పోలీస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి నాంపల్లి 5వ ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కె.లక్ష్మణ్‌రావు ఎదుట హాజరుపరిచారు. నిందితులకు న్యాయమూర్తి రెండు రోజుల జైలుశిక్ష విధించారని పోలీసులు తెలిపారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి



మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, తదితరులు

ముషీరాబాద్: అన్ని రంగాల్లో వెనుకబడిన నాయీబ్రాహ్మణుల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్‌పార్టీ కట్టుబడి ఉంటుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో నాయీబ్రాహ్మణులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అధికారంలోకి రావడానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. నగర కాంగ్రెస్ నాయకులు వీ.డీ కృష్ణ, లక్ష్మణ్, ప్రభాకర్, డివిజన్ అధ్యక్షుడు పోతరాజు భాస్కర్, సాయిబాబా, మల్లేష్‌యాదవ్, మేడి సురేష్, నాయిబ్రాహ్మణ సంఘం నేతలు కె. రాములనాయి, కె.నాగరాజు, ఐలయ్య, దశరథ్, సత్యనారాయణ, వెంకట్ పాల్గొన్నారు.

'దివ్యాంగుల బంధు' ప్రవేశపెట్టాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు దివ్యాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలని 'డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్' జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దివ్యాంగుల బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ.. చీఫ్ సెక్రటరీ శాంతకుమారికి మెయిల్ ద్వారా వినతిపత్రం అందజేశారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలో మెయిల్ చేసిన పత్రాలను విడుదల చేశారు. వల్లభనేని ప్రసాద్ మాట్లాడుతూ.. దివ్యాంగుల నిరుద్యోగ భృతి రూ.4వేలు, నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. భారతి, ఉపాధ్యక్షుడు కాటమోని వెంకటేష్‌గౌడ్, నాయకులు కిషోర్, నవాజ్‌ఖాన్, గణేష్ కుమార్ తదితరులున్నారు.

అందరినీ ఏకం చేసేది క్రీడలే !



భారత వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ వెంకట నారాయణ

కాచిగూడ: దేశంలో ఎన్ని జాతులు, మతాలు, భాషలు, ప్రాంతాలున్నా.. అందరినీ ఏకం చేసే శక్తి క్రీడలకు మాత్రమే ఉంటుందని భారత వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ వెంకటనారాయణ అన్నారు. జాతీయ క్రీడాదినం సందర్భంగా కాచిగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వెంకటనారాయణను కళాశాల ప్రిన్సిపాల్ వైఎస్ స్వర్ణలత ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను వివిధ క్రీడల్లో ప్రోత్సహించాలని కళాశాల అధ్యాపకులను ఆయన కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ వైఎస్ స్వర్ణలత, సీనియర్ లెక్చరర్లు వి.ప్రసాదరావు, రాధిక, గీతాబాయ్, రజని, రామ్‌మోహన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మయ్య తదితరులున్నారు.

మాతృభాషపై పట్టు సాధించాలి



మాతృభాషా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లావణ్యకుమారి

కాచిగూడ: మాతృభాషలో ప్రావీణ్యత సాధిస్తే ఇతర భాషలను సులువుగా ఆకలింపు చేసుకోవచ్చని ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ అన్నారు. తెలుగు మాతృభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం బర్కత్‌పురలోని తెలంగాణ యువతి మండలి శ్రీమతి ఏ.శ్యామలదేవి మహిళా డిగ్రీ కళాశాలలో మాతృభాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా సజీవంగా ఉండాలంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయాల్లో తెలుగును ద్వితీయభాషగా ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వసుంధర, ప్రిన్సిపాల్ లావణ్యకుమారి, లెక్చరర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

ముషీరాబాద్: నియోజకవర్గ అభ్యర్థిగా ప్రస్తుత ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను ప్రకటించడంపై రాంనగర్ డివిజన్ రిసాలాకు చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం డివిజన్ అదులు రావుల పాటి మోజెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ షాదీముబారక్, పేద ముస్లింల ఆర్థికాభివృద్ధికి లక్ష రూపాయలు తదితర పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింలు బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. ముఠా జైసింహ, మైనార్టీ విభాగం అధ్యక్షులు సయ్యద్ ఆలామ్‌దార్‌హుస్సేన్, నగర నాయకులు ముక్తార్ హుస్సేన్, ముదిగొండ మురళి, హేజాజ్‌హుస్సేన్, మహ్మద్‌మోయిస్, ఎర్రం శేఖర్, శంకర్‌ముదిరాజ్, ప్రవీణ్ తదితరులున్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

ముషీరాబాద్: డివిజన్‌లోని రాంనగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 42వ వార్షిక కల్యాణ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లవెల్లి అంజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు ఎం.ఎన్.శ్రీనివాస్‌రావు, సికింద్రాబాద్ మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్‌లతో పాటు పలువురు డివిజన్ల కార్పొరేటర్లు హాజరై స్వామివారి కల్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఐలాపురం వెంకటేశ్వరశర్మ, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎంఎన్. శ్రీనివాస్‌రావు, తదితరులు

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD
I.A.No.1520 OF 2023
IN
O. A. No. 494 OF 2023

Between:
Bank of Baroda, Gandhinagar Branch # 1-4-879/42/6/A/1, Opp: Surya Residency, Street No.8, Gandhinagar, Secunderabad-80 Rep. by its Chief Manager
...Petitioner/Applicant
AND
Mr.Malki Reddy Mukunda Reddy, S/o Mr. Malki Reddy Yadi Reddy Aged about 54 years, Occ: Business, R/o H.No.1-3-183/40/C/ 1, SBI Colony, Gandhinagar, New Bakaram, Hyderabad-08 And another.
...Respondents/Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To
1. Mr.Malki Reddy Mukunda Reddy, S/o Mr. Malki Reddy Yadi Reddy Aged about 54 years, Occ: Business, R/o H.No. 1-3-183/40/C /1, SBI Colony, Gandhinagar, New Bakaram, Hyderabad-08 **...Respondent No.1**
2. Mrs. Malki Reddy Rama Devi, W/o Mr. M.R. Mukunda Reddy, Aged about 47 years, Occ: House Wife R/o H.No.1-3-183/40/C/1, SBI Colony, Gandhinagar, New Bakaram, Hyderabad-80 **...Respondent No.2**

Please take notice that the Petitioner/Applicant Bank filed above OA No.453 0f 2023 before the DRT-II, Hyderabad for recovery of **Rs.23,51,446.27ps** against the Respondents / Defendants as outstanding against the person and property of the Respondents / Defendants with further interest which includes overdue interest with monthly rests from the date of the OA to till the date of realization. The Petitioner Bank has filed Interlocutory Application for attachment of the property as second charge covered under Regd.Sale Deed Document No.1126/2020 dated 13-03-2020 registered at SRO Chikkadpally, Hyderabad belongs to Respondent / Defendant No.1. The O.A and IA is posted on 26.09.2023 for your appearance. You are required to appear before the Hon'ble Tribunal on 26.09.2023 at 10-30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

Given under my hand and seal of the Tribunal on this day of the 24TH day of August, 2023.

// By Order of the Tribunal //
REGISTRAR
Debt Recovery Tribunal-II
Hyderabad.